

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 52.062 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 50, ఎన్ఎఫ్‌సికి200, పెన్నా డెల్టాకు 1000, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 96.680మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు

## స్వామివారిని దర్శించుకున్న వేమిరెడ్డి దంపతులు



**కోవూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే టీటీడీ బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం తెల్లవారు జామున తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వేమిరెడ్డి దంపతులతో పాటు వారి తనయులు అర్జున్‌రెడ్డి, ఐసితా దంపతులు, శ్రీనివాసులురెడ్డి, నీలిమారెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు.

## ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని అభినందించిన వేమిరెడ్డి



**నెల్లూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త విద్య** ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి లో ద్వితీయ స్థానాని సాధించిన ఏం. దేదివ్య ని శుక్రవారం నారాయణ విద్యాసంస్థల జీయం వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి పుష్ప గుచ్చాలు అందించి సత్కరించారు. నగరంలోని స్థానిక చెముడు గుంట కళాశాలలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతికి పాటుపడుతున్న అధ్యాపక బృందాన్ని ప్రశంశించారు. పరీక్షలు ఏవైనా తమ విద్యార్థులు ప్రధమంగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో డీన్ మహేష్, ఏజీయం హాజరత్ నాయుడు, ప్రిన్సిపాల్ విశ్వజ, సిబ్బంది వెంకటేశ్వర్లు, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## కాకాణి ఆచూకి తెలిపితే గిఫ్ట్ ఇస్తాం

❖ శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి





**వెంకటాచలం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆచూకి తెలిపిన వారికి కరోనా ప్యాలస్ గిఫ్ట్‌గా అందజేస్తామని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కాకాణి గోవర్ధన్ రెడ్డి పై తీవ్ర స్థాయి లో ధ్వజమెత్తారు. మండల పరిదిలోని రామదాసు కండ్రిగ పంచాయతీ లోని నాయుడుపాళెం గ్రామంలో 16 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు,5 లక్షలతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే చంద్రమోహన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ సవాళ్లు విసిరి తొడలు కొట్టిని కాకాణి ఇప్పుడు ఎక్కడున్నాడో అర్ధము కాలేదన్నారు. నోటికి వచ్చినట్టు మాట్లాడిన నాయకుడు పిరికి పందుల్లా పారిపోవడం సిగ్గు చేటు అన్నారు. వల్లభనేని వంశి మాట్లాడుతునప్పుడు జగన్మోహన్ రెడ్డి కండించాల్సిందిపోయి వెనుకేసుకోని రావడం దారునమన్నారు. అదే జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను ప్రశ్నించిన కిరణ్ పై పోలీసులు చట్ట పరమైన చర్యలు తీసుకున్నారన్నారు ప్రజా స్వామ్యంలో హుందా రాజకీయాలు చేయాలి తప్ప అవినీతి అక్రమాలకు పాల్పడి పోలీసులకు చిక్కకుండా తిరగడం కాకాణి నైజం అన్నారు. నకిలి పత్రాల కేసులో సుప్రీం కోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకొని పోలీస్ స్టేషన్లో వరుసగా ప్రతి రోజు నెల రోజుల పాటు కాకాణి సంతకాలు చేసింది కాదా అని ప్రశ్నించారు. పోలీసులను నడి రోడ్డుపై బట్టలు ఊడదీస్తాం అన్న కాకాణి ఇప్పుడు పోలీసులను చూసి ఎందుకు దాక్కున్నారో అర్ధం కావటం లేదన్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డికి నాయుడుపాళెం గ్రామస్తులు మల్లి నరసయ్య ఆధ్వర్యంలో గుర్రపు బండిపై ఊరేగింపుగా గ్రామంలోకి తీసుకవచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎంపిడిఓ కల్పన, ఏఎమ్‌సి చైర్మన్ గాలి రామకృష్ణ రెడ్డి, జనసేన నాయకుడు బొబ్బేపల్లి సురేష్ నాయుడు, రాధా కృష్ణ నాయుడు ,నాగార్జున రెడ్డి, చాట్ల వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా పోలీసుల స్పెషల్ డ్రైవ్



**నెల్లూరు క్రైం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** జిల్లాలో అక్రమ రవాణా, అసాంఘీక కార్యకలాపా లు అడ్డుకట్ట వేసే చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు లు బుధవారం రాత్రి నుండి గురు వారం తెల్లవారుజాము వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. జిల్లా ఇంచార్జ్ యస్‌పి ఎఆర్, దామోదర్ ఆదేశాల మేరకు అతను పై ఎస్పీ సిహెచ్ సౌజన్య పర్యవేక్షణలో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. అన్ని కూడళ్ళు, హైవే, ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాలలో విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. క్షుణ్ణంగా వాహనాలు చేసి తనిఖీ చేసి, నేరపూరిత కార్యక్రమాలు జరగకుండా, అక్రమ రవాణా అద్దు కట్టకు ముమ్మరంగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ లైసెన్స్ లేని, మద్యం సేవించి వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్ వంటివి నిర్మూలించాలని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టీవ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధించాలని ఆదేశించారు. జాతీయ రహదారులపై రాంగ్ రూట్‌లలో వెళ్ళవద్దన్నారు. గమ్యాలకు క్షేమంగా చేరాలని, ఇతరులకు, తమకు ప్రాణనష్టం జరగకుండా తమ ప్రాణాలను రక్షించుకోవాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విజబుల్ పోలీసింగ్ ముమ్మరం చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తం గా సుమారు 4 వేల వాహనాలు తనిఖీ చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ 27 మందిపై 27 కేసులు, 75 మందిపై లీజు యాక్ట్ కేసులు నమోదు, రూ.68,420లు ఫైన్ విధించి, 15 అనధికార వాహనాలు సీజ్ చేశారు.

## నెల్లూరు కార్పొరేషన్ ఇన్‌ఛార్జ్ కమిషనర్ గా వై.ఓ.నందన్



**నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్ ఇన్‌ఛార్జ్ కమిషనర్‌గా కార్పొరేషన్‌లో ఆడిషనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న వై.ఓ.నందన్ ను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డిపార్ట్మెంట్ ఉత్తర్వులు జారీ చేశారు.

## వి ఆర్ కు ఇద్దరు సీఐలు

**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** నగరంలో ఒకేరోజు చోటు చేసుకున్న రెండు హత్యలకు పోలీస్ సిబ్బంది నిర్లక్ష్యమే కారణంగా భావిస్తూ ఇద్దరు సీఐలను విఆర్‌కు పంపిస్తూ డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు. నెల్లూరు నగరంలో ఈనెల 16వ తేదీ రాత్రి వేదయపాలెం, నవాబుపేట పోలీస్ స్టేషన్లో పరిధిలో రెండు హత్యలు జరిగాయి. ఈ రెండు ఘటనల నేపథ్యంలో ఆయా స్టేషన్ల సిఐలు శ్రీనివాసులు రెడ్డి, షేక్ అన్వర్ భాషలను విఆర్‌కు పంపిస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

## సోదరి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి నారాయణ



**కోవూరు ఏప్రిల్ 18 ప్రభాతవార్త** రాష్ట్ర పురపాల కశాఖ మంత్రి పొంగూరు నారాయణ శుక్రవారం రాత్రి కోవూరులోని తన వరుసకు సోదరి అయిన వెంకటసుబ్బమ్మమృతి చెందడంతో కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకట సుబ్బమ్మ కుమారులను పలకరించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులనుఓదార్చి తన సానుభూతి తెలియజేశారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నేతలు అశోక్ కుమార్ మామిడాల మధు పిచిక మధుసూదన్ రావు చాట్ల నరసింహారావు గిరి నాటికి రాణి వెంకట్ తదితరులు ఉన్నారు

## జిల్లాను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు కృషి

❖ టీం వర్క్‌తో జిల్లా అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి
❖ జిల్లా ప్రత్యేక అధికారి డా. ఎన్.యువరాజ్





**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త** వినూత్న ఆలోచనలు, టీం వర్క్‌తో జిల్లా అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని, జిల్లా లోని వనరులను, ప్రజావసరాలను గుర్తించి అన్ని స్థాయిల్లోని డేటాను అనుసంధానం చేసి జిల్లాను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి డా. ఎన్.యువరాజ్ అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సమన్వయం చేసేందుకు నియమించిన జిల్లా ప్రత్యేక అధికారి, పరిశ్రమలు, వాణిజ్య శాఖల కార్యదర్శి యువరాజ్ శుక్రవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. తొలుత జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ వివిధ రంగాల్లో జిల్లా ప్రగతిని ఆయనకు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి యువరాజ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలన ద్వారా మాత్రమే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, కిందిస్థాయిలో అధికారులు చేసిన ప్రయోగాల ద్వారా మాత్రమే ఉన్నతంగా తీర్చిదిద్దుతాయన్నారు. జిల్లాలోని అధికారులతో స్ట్రాటజిక్ కోర్ గ్రూప్ ను తయారుచేసి ప్రజావసరాలను తెలుసుకొని, అందుబాటులో ఉన్న వనరులతో జిల్లాను అన్ని రంగాల్లో అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. నేటి ఆధునిక సమాజంలో వివిధ మార్గాల ద్వారా సమాచారాన్ని సేకరించడం సులువని, దానిని క్రోడీకరించి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. అదేవిధంగా టూరిజం పరంగా జిల్లాను అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. జిల్లాలోని పుణ్యక్షేత్రాలు, బీచ్, ఇతర ప్రముఖ ప్రాంతాలను అనుసంధానం చేస్తూ టూరిజం ప్యాకేజీ నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే నేటి యువత ట్రెక్కింగ్ చేసేందుకు ఆసక్తిగా ఉన్న దృష్ట్యా, అటవీ ప్రాంతంలో ట్రెక్కింగ్ కు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. స్వయం సహాయక సంఘాల లోని మహిళలు ఎంటర్ప్రెనుర్స్‌గా మారేందుకు తోడ్పాటు అందించాలన్నారు. అలాగే జిల్లా జిడిపి పెరిగేందుకు సర్వీస్ సెక్టార్‌లోని అగ్రికల్చర్, హార్టికల్చర్ తదితర రంగాల్లో వృద్ధి సాధించాల న్నారు. పరిశ్రమల ఏర్పాటుకు చేయూతని స్తూ, వెనుకబడిన వాటిని ప్రోత్స హించాలన్నారు. టిడ్కో గృహాలలో ఎక్కువ మందిని చేరేవిధంగానూ, వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. మహిళలు రొటీన్‌గా చేసే ఉత్పత్తులు కాకుండా కొత్తవాటిపై దృష్టి పెట్టేవిధంగా మెప్మా అధికారులు కృషి చేయాలన్నారు. స్కూల్ హెల్త్ కార్యక్రమాలు నిర్వ హించడం ద్వారా బాలికలు రక్తహీనత లేకుండా చేయవచ్చునన్నారు. పేదలకు ఉపాధి, భూగర్భ జలాలు పెంచే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలన్నారు. పథకాలు సమర్థవంతంగా అమలు చేయుటకు అధికారుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ, డిఆర్ ఓఉదయ భాస్కరరావు, ఆర్డీవోలు అనూష, వంశీ కృష్ణ, పావని, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గుక్కెడు త్రాగునీటి కోసం బోలెడు కష్టాలు

❖ రెండు రోజుల నుండి త్రాగునీటి ఎద్దడి ❖ బహిరంగ సభలో తెలిపిన పట్టించుకోని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ
❖ ఎమ్మెల్యే మాట లెక్కచేయని అధికారులు





**కొడవలూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** మండలంలోని పాత వంగల్లు పంచాయతీ వడ్డీ పాలెం గ్రామంలో త్రాగునీరు లేక రెండు రోజుల నుండి ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారు. వడ్డీ పాలెం గ్రామంలో సుమారు 150 కుటుంబాలు ఉన్నాయి, రెండు మోటర్లు త్రాగునీరు సరఫరాకి ఈ గ్రామానికి ఉండగా అవి కాస్త మరమ్మతులకు గురైనాయి. అప్పటినుండి త్రాగునీటి కోసం పక్క గ్రామానికి వెళ్లి దాహార్తి తీర్చుకునే దౌర్భాగ్య పరిస్థితి తమ గ్రామంలో ఏర్పడిందని ఆవేదన చెందారు. పక్క గ్రామాల నుండి త్రాగునీరు ద్విచక్ర వాహనాలపై తరలిస్తున్నారు. ఎన్నో సమావేశాల్లో ఎమ్మెల్యే త్రాగునీటి సమస్య కోవూరు నియోజకవర్గంలో ఎక్కడ కూడా ఉండకూడదని సంబంధిత అధికారులకు ముఖాముఖిగా మాట్లాడి తెలిపిన విషయాన్ని ఈరోజు అధికారులు తుంగలో తొక్కేస్తున్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సర్వసభ సమావేశంలో వడ్డీ పాలెం గ్రామానికి చెందిన ప్రజలు సంబంధిత అధికారిని నిలదీశారు. ఈ సమస్యను పలుమార్లు పరిపాలకులకు, అధికారులకు తెలిపిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా అధికారులైన వడ్డీ పాలెం గ్రామానికి త్రాగునీరు సమస్య పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఎంపీడీవో వివరణ పాత వంగల్లు పంచాయితీ వడ్డీ పాలెం గ్రామంలో తాగునీటి సమస్యపై స్థానిక ఎంపీడీవో సుబ్బారావును ఫోన్ లైన్ ద్వారా వివరణ కోరగా సంబంధిత అధికారులకు తెలియపరిచి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

## వై.ఈ.ఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం,

❖ నూతన కార్యాలయం ఏర్పాటు



**నెల్లూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త విద్య** శుక్రవారం నగరంలోని స్థానిక మినీ బైపాస్లోని జ్యోతి రావు పూలె ప్రాంతంలో వై. ఈ. ఎస్ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా రాష్ట్ర గెజిటెడ్ జెయేసి అధ్యక్షులు కేవి కృష్ణయ్య యాదవ్, ఆడిషనల్ ఎస్పీ అసెంబ్లీ చీఫ్ మార్షల్ వి.గణేష్ బాబు యాదవ్, ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్ యాదవ్ లు పాల్గొని ప్రారంభించారు. అనంతరం శ్రీ కృష్ణ సాయి కన్వర్షన్ హాల్ నుందు అసోసియేషన్ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గెజిటెడ్ జెయేసి అధ్యక్షులు కేవి కృష్ణయ్య మాట్లాడుతూ యాదవ కుటుంబాలలో విద్య ఉద్యోగాలలో ఉండే విధంగా ప్రతి గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలన్నారు. చీఫ్ మార్షల్ వి గణేష్ బాబు యాదవ్ మాట్లాడుతు క్యాంపస్ ఏర్పాటు చేసి విద్యాభివృద్ధి సాధించి యాదవ కుటుంబాలలో నైతిక విలువలను పెంపొందించాలన్నారు. రాష్ట్ర వైఈఎస్ అధ్యక్షులు, ఫౌండర్ డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ అసోసియేషన్ ను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింపాచేశామని, అన్ని జిల్లాలలో మరింత పటిష్టంగా చేస్తూ యాదవ ఉద్యోగ మిత్రులందరి సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వై ఈ ఎస్ జిల్లా నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా గుమ్మడి శ్రీనివాసులు యాదవ్‌ఉడత వెంకటేశ్వర్లు యాదవ్ లు ఎంపిక కాగా జిల్లా అధ్యక్షులుగా ఎన్.రవీంద్ర యాదవ్, జిల్లా ప్రదాన కార్యదర్శి గా పి.శ్రీనివాసులు యాదవ్‌జిల్లా ఆర్థిక కార్యదర్శి గా వై. జానకిరామ్ యాదవ్ లు ఎంపికైయ్యారు. అలాగే గౌరవ సలహా దారులు గాఏ. నాగేశ్వరరావు యాదవ్‌ఏ.వెంకటేశ్వర్లు యాదవ్‌దయాకర్, గురు ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సభ్యులుగాబి.మురళి, బి.కోటేశ్వరరావుజి.గోపాల్ లు ఎంపికైయ్యారు. అలాగే మిగిలిన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుండి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ముత్తుకూరును మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దనున్న అదానీ కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్, అదానీ ఫౌండేషన్

❖ పీ4 విధానంలో ముత్తుకూరు పంచాయతీ అభివృద్ధిలో భాగస్వాములు కానున్న ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ❖ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్






**ముత్తుకూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త** అదానీ కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్, అదానీ ఫౌండేషన్ ముత్తుకూరును మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దనున్నారని, పీ 4 విధానంలో అభివృద్ధిలో ముత్తుకూరు పంచాయితీ, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు భాగస్వాములు కానున్నారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌లు తెలిపారు. మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఆవరణంలో సమావేశం నిర్వహించారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ పి.కృష్ణయ్య, తదితర అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో పోర్టు ప్రతినిధులు ప్రకటించారు. అదానీ కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్, పీఆర్వో వేణుగోపాల్, కార్పొరేట్ ఎఫైర్స్ హెడ్ కేఎం రామ్, సీఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజన్ తదితరులకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్‌లు మాట్లాడుతూ మొదటగా రెన్యూబల్ ఎనర్జీ, శానిటేషన్, ఎడ్యుకేషన్ ఎంపవర్మెంట్ అంశాలపై అధానీ ప్రత్యేక దృష్టి పెట్టనున్నారన్నారు. స్టేడియం నిర్మాణంతో పాటు శ్మశానం అభివద్ధి బాధ్యతలను కూడా చేపట్టాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి కోరారు. కృష్ణపట్నం పోర్టుకు ముఖద్వారమైన ముత్తుకూరును సుందరంగా తీర్చిదిద్దాలని, పీ4 కార్యక్రమంతో త్వరలోనే ఆ కల నెరవెరబోతోందన్నారు. అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ఈ కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. ఉదారంగా నిధులు ఇవ్వాలని పోర్టు ప్రతినిధులను కోరుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఆరోగ్య, ఆనందదాయక వాతావరణం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, అందులో భాగంగా మొదట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బాధ్యత అందరిపై ఉందని అన్నారు.

**పక్కా ప్రణాళికతో అభివృద్ధి: అదానీ పోర్టు సీఈఓ జగదీష్ పటేల్**

పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేస్తామని, మాకు అద్భుతమైన అవకాశం దక్కిందని ఆదానీ పోర్టు సిఈఓ జగదీష్ పటేల్ పేర్కొన్నారు. ప్రజలు కోరుకున్న విధంగా ముత్తుకూరును అభివృద్ధి చేస్తామని, ఇది కాన్సూర్ మోడల్ లో జరుగుతుందన్నారు. మొదట రెన్యూవల్ ఎనర్జీ, ఎడ్యుకేషన్ ఎంపవర్మెంట్, శానిటేషన్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. ఒక్కో అంశంలో 100 శాతం ఫలితాలతో ముందుకు సాగుతామన్నారు. దశల వారీగా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్‌కు కృష్ణపట్నం హైస్కూలు విద్యార్థినులు విష్ణుప్రియ, కె.పూజిత, బి.మిశ్రిత, ముత్తుకూరు హైస్కూలు విద్యార్థిని ఎ.పూజి ఎంపికైయ్యారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ప్రజాప్రతినిధులు, అధికారులు, అదానీ ప్రతినిధులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నాగ అనూష, డ్వామా పీడీ గంగాభవాని, తహసీల్దార్ స్వప్న, ఎంపీడీఓ నాగమణి, పోర్టు ప్రతినిధులు వేణుగోపాల్(పీఆర్వో), కేఎం రామ్ (కార్పొరేట్ ఎఫైర్స్ హెడ్), రాజేష్ రంజన్(సీఎస్ఆర్ హెడ్), మండల కన్వీనర్ పలం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఈదురు రామ్మోహన్ రెడ్డి, బొనికి ఆనందయ్య, మల్లికార్జున యాదవ్, రాగాల శివకృష్ణ, అబ్దుల్ షఫీ వల్ల అక్కయ్య గారి ఏడుకొండలు తిరుమల శెట్టి సతీష్ నాయుడు, దీనయ్య, ఆల్ ముత్తు, వావిల జనార్ధన్, కొత్తపల్లి రమేష్ శర్మ, గ్రామ పంచాయతీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెక్కేమిట్టలో చలివేంద్రం ఏర్పాటు



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 38వ డివిజన్ టెక్కేమిట్ట సెంటర్ నందు శుక్ర వారం చలివేంద్రాన్ని 38 డివిజన్ తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్‌చార్జ్ షేక్ బషీర్ ఆధ్వర్య ంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. చలివేంద్రం ఏర్పాటు సంద ర్భంగా తొలిరోజు స్థానిక ప్రజలకు, వాహన దారులకు మజ్జిగను అందించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ భానుశ్రీ మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ఎండలు విపరీతంగా ఉన్నాయన్నారు. టెక్కేమిట్ట ప్రాంతం ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రాంతమన్నారు. ఈ ప్రాంతం మీదుగా ఎంతో మంది వాహనదారులు, పాదచారులు అటు ఇటు రాకపోకలు సాగిస్తుం టారన్నారు. వారి సౌకర్యార్థం, దాహార్తిని తీర్చేందుకు 38వ డివిజన్ టీడీపీ యూనిట్ ఇన్‌చార్జ్ షేక్. బషీర్ ఆధ్వర్యంలో చల్లని మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. చలివేంద్రం ఏర్పాటు సందర్భంగా తొలిరోజు ప్రజలకు తన చేతుల మీదుగా మజ్జిగను అందజేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన బషీర్‌ను ఈ సందర్భంగా భానుశ్రీ అభినందించారు. ఈ కార్యక్రమంలో 38 డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు మహమ్మద్, కరీముల్లా, మైను, సుభాష్, ప్రసాద్, బాబు, గౌస్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సిఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు మంత్రి 'ఆనం'సూచనలు



**ఆత్మకూరు, ఏప్రిల్18,ప్రభాతవార్త:** ఆదివా రం రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మ దినోత్స వాన్ని ఆత్మకూరు నియోజ కరవ్గంలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర దేవాదాయ - ధర్మాదాయ శాఖామంత్రి ఆనంరామ నారాయ ణరెడ్డి తెలుగుదేశంపార్టీ ముఖ్య నేతలకు సూచనలిచ్చారు.ముఖ్యమంత్రి జన్మది నాన్ని ఒక పండగలా భావించి ప్రతి గ్రామంలో వేడుకలు నిర్వహించాలని మంత్రి ఆనం నేతలకు సూచిం చారు. మండల కేంద్రాల్లో ఉదయం వేడుకలను నిర్వహించి మధ్యాహ్నం నుండి అందరూ నియోజకవర్గ కేంద్రానికి చేరుకొని చంద్రబాబు నాయుడు జన్మదినోత్స వాన్ని అట్టహాసంగా నిర్వహించాలని మంత్రి ఆనం సూచించారు. చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా వారు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆశిస్తూ ప్రత్యేక హోమాన్ని నిర్వహిస్తున్నా మని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

## వాయల జాలమ్మ కుటుంబాన్ని పరామర్శించిన పొడపాటి సుధాకర్

**ఉలవపాడు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ అలగాయ పాలెం పట్టపాలెం గ్రామంలో వాయిల జాలమ్మ కుటుంబాన్ని పొడపాటి సుధాకర్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శి ంచారు.



## శ్రీసీతారామ స్వామి వారి కళ్యాణలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఉలవపాడు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ వాక గ్రామంలో శ్రీ సీతారాముల స్వామి వారి దేవస్థానం నందు జరిగిన శ్రీ సీతారామస్వామి కళ్యాణ మహోత్సవంలో శుక్రవారం కందు కూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదం చేసి ఎమ్మెల్యే కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రహరిగోడ నిర్మాణంలో వివాదం చామాదలలో ఇరువర్గాల దాడులు

**జలదంకి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** జలదంకి మండలం చామదల ప్రధాన గ్రామంలో ప్రహరిగోడ నిర్మాణం విషయంలో నెలకొన్న విభాదాల కారణంగ గురువారం రాత్రి ఇరువార్గలవారు దాడులకుదిగారు.దాడులలో పలువురికి గాయాలైనాయి.గ్రామస్తుల కదనంమేరకు గ్రామానికి చెందిన దేవరపల్లి సుదాకర్‌రెడ్డి,దేవరపల్లి విజయభాస్కర్‌రెడ్డి కుటుంబాలమధ్య గతంలో ప్రహరిగోడ చేపట్టే క్రమంలోవివాదం నెలకొంది.అయితే అప్పట్లో పెద్దలజోక్యంతో సద్దుమణిగింది.కాగ గురవారం విజయభాస్కర్‌రెడ్డి తన నివాసంచుట్టు ప్రహరి నిర్మించేందుకు పనులు చేపట్టారు,దానికి అభ్యంతరం తెలుపుతుసుధాకర్‌రెడ్డి కుటుంబానికి చెందిన మహిళలు అడ్డుచెప్పారు.ఈసందర్భంగ పద్మావతి తనపై దాడి జరిగిందని జలదంకి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదుచేసింది.ఈనేపద్యంలో ఇరుకుటుంబాల గ్రూపు లైన రెండు సామాజిక వర్గాలవారు కలుగజేసుకొని సవాళ్ళు ప్రతి సవాళ్ళు చేసుకోవడంతో ఆదికాస్త ముదిరి పాకానపడి రాత్రివేళ రాళ్ళదాడులు జరుపుకు న్నారు.దీంతో గ్రామంలో భయానక వాతావరణం ఏర్పడింది ఏంజరుగుతుందో తెలియక చుట్టుప్రక్కల నివాసాలవారు వణికిపోయారు.అదే సమయంలో మరోవర్గ వారు స్థానిక టిడిపినేత వెంకటేశ్వర్లురెడ్డి నివాసంవద్దకు వెళ్ళి ప్రహరి తలుపులు, ద్వంసంచేశారు.ఈ సంఘటన స్తానికంగ పెద్ద చర్చనియా ంశమైం ది.గోడవపడింది దాడులు జరిగింది రెండుకుటుంబాలమద్యకదా మరి వెంకటేశ్వర్లురెడ్డి ఇంటిమీదకు పోవా ల్సి న అవసరం ఏంటని పలువురు తప్పుపడుతున్నారు.ఇరువర్గాలవారు పోలీసులను ఆశ్రయించారు. ఎస్ఐ లతీవున్నీష తన సిబ్బందితో గ్రామానికివెళ్ళి పరిస్థితిని సమీక్షించారు.బందోబస్తు ఏర్పాటుచేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.ఇరవర్గాల పెద్దలతో చర్చిస్తున్నారు.

## టిడిపి నాయకుడిని పరామర్శించిన మెట్టుకూరు



**సీతారామపురం ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని ఒగూరు వాండ్ల పల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు యారవ మోహన్‌రెడ్డి తల్లి యారవ వెంకట సుబ్బమ్మ అంత్యక్రియలలో మాజీ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి పాల్గొన్నారు. వెంకట సుబ్బమ్మ మృతి దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యారవ మోహన్‌రెడ్డిని పరామర్శించి తన ప్రగాఢసానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గాజులపల్లి చంద్రారెడ్డి, శేఖర్, కలివెల ఎలిషకుమార్ పాల్గొన్నారు.

## ఆధార్ నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండ




**మనుబోలు ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** స్థానిక బిట్ -2 సచివాలయం వద్ద ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని శుక్రవారం నాడు ఏర్పాటు చేశారు. ఈకేంద్రానికి నూతనంగా ఆధార్ నమోదు చేసుకోవడానికి మనుబోలు కాగితాల పూరు కొమ్మలపూడి ముద్దమూడి ,చెరుకు మూడి గ్రామాల నుండి తమ ఆధార్‌లను నమోదు చేసుకోవడానికి అనేక మంది గిరిజనులు హాజరయ్యారు. కేంద్రాన్ని తహసిల్దారు సుబ్బయ్య , ఎంపిడిఒ జలజాక్షి పరిశీలించారు. ఈకార్యక్రమం శనివారం నాడు కూడా నిర్వహించడం జరుగుతుందని ఆధార్ లేని వారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో విఆర్ఒ నాగార్జునరెడ్డి సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు చట్టసవరణను వ్యతిరేకిస్తూ మండిపడ్డ ముస్లిం జెఎసి




**కావలి, ఏప్రిల్18 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్‌బోర్డు చట్టసవరణ, ముస్లిం ఆస్తులను స్వాధీనం చేసుకునే కుట్రలో భాగమేనని ముస్లిం జెఎసి నాయకులు తీవ్రస్థాయి లో మండిపడ్డారు. కావలి పట్టణ రైల్వేరోడ్డు జర్నలిస్ట్‌క్లబ్‌లో శుక్రవారం ముస్లిం జెఎసి నేతలు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముస్లిం జెఎసి నాయకులు షేక్.నసీర్‌అహ్మద్, ఎంబిఎఫ్ రెహమాన్, షేక్.షారుఖ్, వామపక్ష నాయకులు లక్ష్మిరెడ్డి, తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ చట్టసవ రణను వ్యతిరేకిస్తూ ఈ నెల 21వ తేది ఉదయం 9 గంటలకు కావలి పట్టణంలోని జెండాచెట్టువద్దనుంచి భారీ ర్యాలీగా ఆర్డీఓ కార్యాలయం వరకు చేరుతుందని తెలిపారు. భారతరాజ్యాంగం అన్ని మతాలకు వారి ఆస్తులను నిర్వహించుకునే హక్కును కల్పించిందన్నారు. అయితే, కేంద్రప్రభుత్వం ఈ హక్కును కాలరాసేందుకు ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు. ఈ చట్టంలో ముస్లింనేతలను వక్ఫ్‌బోర్డు సభ్యులుగా చూపించడం కేవలం మొసలి కన్నీరు కార్చడమేనన్నారు. ఇది ముస్లిం మత ఆస్తులపట్ల కేంద్రప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. దేశంలోని ముస్లింలు, ప్రజాస్వామికవాదులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు ఈ వక్ఫ్‌బోర్డు బిల్లు సవరణచట్టాన్ని వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. బాబ్రీ మసీదు కూల్చివేతరోజు నుండి మొదలుకుని ఆర్టికల్ 370 రద్దు, ఎన్ఆర్‌సి వంటి చట్టాలను అమలుచేసేవరకు కేంద్రప్రభుత్వం గత పదేళ్లుగా నిరంకుశ చర్యలకు పాల్పడుతుందని దుయ్యబట్టారు. ఈ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ముస్లిం సోదరులు, మైనారిటీలు, వామపక్షనేతలు, ప్రజలు పాల్గొని ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెఎసి కమిటీనాయకులు జమీర్, జిలాని, మహబూబ్‌బాషా, ఎస్‌డి మహబూబ్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కలిసిన బ్రహ్మదేవం టిడిపి నాయకులు



**ముత్తుకూరు, ఏప్రిల్ 18, ప్రభావార్త :** ముత్తుకూరు తాసిల్దార్ పి. స్వప్నను శుక్రవా రం టిడిపి నాయకులు మర్యాదపూ ర్వకంగా కలిశారు. అనంతరం తహశీల్దార్ స్వప్నతో బ్రహ్మదేవం పంచాయితీలోని సమస్యలపై చర్చించారు. తహశీల్దార్ కలిసిన వారిలో కొత్తపల్లి రమేష్ శర్మ, ఆలూరు విష్ణువర్ధన్ రావు, పసుపులేటి లక్ష్మి ప్రసాదు, అంక య్య,పల్లాల్ రవి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



**కందుకూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** రాష్ట్ర, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వ్యక్తిగత సహాయకులు సాంబశివరావు కుమార్తె ప్రియాంక, అర్జున్ వివాహ మహో త్సవ కార్యక్రమం గురువారం రాత్రి విజయ వాడలోని ఎస్ఎస్ కన్వెన్షన్‌లో జరగగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వ రరావు దంపతులు పాల్గొని నూతన వధూవ రులను ఆశీర్వదించారు.

## ఉదయగిరిలో ఐదో రోజు అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమం



**ఉదయగిరి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్నిమాపక సిబ్బంది శుక్రవారం శివ సాయి ఫీల్లింగ్ స్టేషన్ శ్రీ కృష్ణ ఫీల్లింగ్ స్టేషన్ నందు అవగాహన నిర్వహించారు. మంటలు ఆర్పే విధానం పై అవగాహన కల్పించారు. ఈవిధానం చూపించడం చాలా మంచిదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి అగ్ని ప్రమాదాలపై అవగాహన వస్తుందని ఆయన అన్నారు. వేసవి కాలం కావడంతో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచనలు, సలహాలు పాటించాలని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిమాపక వాఓత్సవాలు కార్యక్రమాన్ని స్టేషన్ ఇన్‌ఛార్జ్ కే.అశోక్ కుమార్ తమ సిబ్బందితో కలిసి శుక్రవారం 5వ రోజు శివసాయి ఫీల్లింగ్ స్టేషన్ శ్రీ కృష్ణ ఫీల్లింగ్ స్టేషన్ నందు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1944లో ముంబై డాక్ యార్డ్ ఓడలో సంభవించిన అగ్ని ప్రమాదంలో 71 మంది అగ్ని మాపక సిబ్బంది అధికారులు మృతికి సంఘీభావంగా వారి ఆత్మ శాంతి కోసం నివాళులర్పించామన్నారు. అనంతరం ప్రమాదం సంభవించినప్పుడు అగ్ని మాపక సిబ్బంది వినియోగించే పరికరాలను ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు వారం రోజులు పాటు జరుగుతాయన్నారు. ఒక్కో రోజు ఒక ప్రదర్శన చేసి చూపిస్తారని ఆయన అన్నారు.అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా పూర్తిగా ఎండిన గడ్డిని మాత్రమే గడ్డి వాములుగా వేయాలని, నివాస గృహాలకు తప్పినిసరిగా 60 అడుగుల దూరం పాటించాలని పెద్ద గడ్డి వాములకు బదులుగా చిన్న చిన్న గడ్డి వాములను ఏర్పాటు చేయాలని, గుడిషకు గుడిసెకు మధ్యన కనీసం దూరం పాటించాలని, బహిరంగ మంటలను అనుమతించరాదని, దీని వలన నిప్పు రవ్వలు గాలిలో ఎగిరి ప్రమాదానికి కారణమగునని, అందుబాటులో తగినంత నీటిని బిందెలతో గాని కలవలతో గాని నిల్వ చేసుకోవాలని చెప్పారు. ఇళ్లల్లో కిరోసిన్ దీపాలను తగినంత రక్షణతో ఉపయోగించాలని, గడ్డి వాములకు దగ్గరగా ఎటువంటి అద్దం మొక్కలను ఉంచరాదు, పడవేయరాదు, గుడిసెలు, ఎలక్ట్రికల్ వైర్లు యొక్క జాయింట్ ఉండరాదు, ఒక ప్లగ్గుతో ఎక్కువ కనెక్షన్లు ఇవ్వరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక ఇన్‌ఛార్జ్ ఆఫీసర్ అశోక్‌కుమార్, లీడింగ్ ఫైర్‌మాన్ మి.అంకయ్య, కే.అరయ్య, అగ్నిమాపక సిబ్బంది శివసాయి, ఫీల్లింగ్ స్టేషన్ ఫీలింగ్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెంగళరావు నగర్‌లో ముస్లింలు ర్యాలీ



**ఉదయగిరి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** వర్క్ఫ బోర్డు చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ శుక్రవారం ముస్లింలు శాంతియుత ర్యాలీ కులమతాలకు అతీతంగా ముస్లిం సోదరుల నేతృత్వంలో శుక్రవారం శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ మైనార్టీల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తున్నారని ముప్పుగా భావించే వక్ఫ్ బోర్డు బిల్లుకు ప్రతిపాదిత సవరణకు వ్యతిరేకంగా ఈ నిరసన చేపడుతున్నామని తెలిపారు. వెంటనే బిల్లును రద్దు చేయాలని ఈ సవరణలు ముస్లింలకు మాత్రమే కాకుండా ఇతర మైనార్టీ వర్గాలను కూడా ప్రభావితం చేస్తామని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే తీయకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు మధ్య పెద్దలు, ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే ప్రార్ధనలు

**బిట్రగుంట ఏప్రిల్ 18(ప్రభాతవార్త ):** బోగోలు మండలం లో శుక్రవారం క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్ధనలు చర్చి ల నందు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల వస్త్రాధానం, అన్నదానకార్యక్రమాలు నిర్వహించారు. క్రైస్తవసోదరులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేసారు.

## కోడూరు వేళాంగణి చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు



**తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** వేళాంగిణి ప్రార్ధనా మందిరంలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలు చర్చి ప్రార్ధన గురువులు లూకాస్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రార్ధనలు నిర్వహించి సిలువను ఊరేగించారు. సందర్భంగా ఫాదర్ గుడ్ ఫ్రైడే ప్రాధాన్యతను వివరించారు. ఏసు ప్రభువు సిలువ వేయబడిన రోజును గుడ్‌ఫ్రైడేగా పిలవడం జరుగుతుందన్నారు. నీతి న్యాయం కోసం పోరాటంతో పాటు పాపులను రక్షించే క్రమంలో యేసు క్రీస్తు బోధనలు సమాజానికి హితమార్గమని పేర్కొన్నారు. ఈ ప్రార్ధనలలో సహాయ గురువులు సాగర్ బ్రదర్ జోసఫ్ భక్తులు పాల్గొన్నారు.

## తలసేమియా బాధిత చిన్నారులకు అండగా సాయిశ్రీ హాస్పిటల్



**కావలి, ఏప్రిల్18 ప్రభాతవార్త :** తలసేమియా బాధిత చిన్నారులకు అండగా కావలి సాయిశ్రీ వైద్యశాల అధినేతలు డాక్టర్ అల్లం శ్రీనివాసులు, డాక్టర్ పిట్టి పద్మశ్రీలు రక్తదాన శిబిరం నిర్వహించడం ఎంతైనా అభినందనీయమని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) అద్యక్షులు డాక్టర్ కామంచి సుబ్బారావు తెలిపారు. తలసేమియా బాధిత చిన్నారుల సహాయార్థం శుక్రవారం సాయిశ్రీ వైద్యశాలలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని డాక్టర్ కామంచి సుబ్బారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కావలి రెడ్‌క్రాస్ తలసేమియా ఆసుపత్రిలో పలువురు చిన్నారులకు ఉచితంగా రక్తం, మందులు, పౌష్టికాహారం అందచేస్తున్నారని తెలిపారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాతోపాటు ప్రకాశం, పల్నాడు జిల్లాలకు చెందిన తలసేమియా వారియర్లు చికిత్స పొందుతున్నారని తెలిపారు. వేసవి కారణంగా రక్తనిల్వలు తగ్గడంతో సాయిశ్రీ వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ అల్లం శ్రీనివాసులు, డాక్టర్ పిట్టి పద్మశ్రీలు రక్తదాన శిబిర నిర్వహణకు ముందుకు రావడం మంచి పరిణామమన్నారు. ఇతరులకు ఈ శిబిరం ఎంతో స్ఫూర్తిని కలిగిస్తుందన్నారు. కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య, వైద్యేతర సేవలు అందించేందుకు రెడ్‌క్రాస్, ఐఎంఎ, రోటరీక్లబ్‌లు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. వేసవి కాలంలో సహజంగా రక్తకేంద్రాలలో రక్తనిల్వలు కొరత ఏర్పడుతుందని తెలిపారు. దీంతో తలసేమియా చిన్నారులతోపాటు ప్రసవించే తల్లులు, ప్రమాద బాధితులు ఇబ్బందులకు గురౌతారని దానిని అధిగమించేందుకు ఒక ప్రణాళికా ప్రకారం శిబిరాలు నిర్వహిస్తున్నామని డాక్టర్ బెజవాడ తెలిపారు. రక్తదాతలకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ శిబిరంలో డాక్టర్ అల్లం శ్రీనివాసులు, డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డిలతోపాటు 40 మంది రక్తదానం చేశారు. ఈ వైద్యశాల పిఆర్ఓ బాషా, కొండబిట్రగుంటకు చెందిన బ్లడ్‌డోనర్, మోటివేటర్ విజయ్ రక్తదాతలను సమీకరించారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు, రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## మండల ప్రజలకు బిట్రగుంట పోలీస్ హెచ్చరిక



**బిట్రగుంట ఏప్రిల్ 18(ప్రభాతవార్త):** మండలంలోకి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ప్రజల వద్దకు ఫైనాన్స్ కంపెనీలకు చెందిన వారమని, వారు మండల ప్రజలను పెండింగు నగదు ఉన్నాయని, ఇంటి వద్దకు వచ్చిన లేదా ఫోన్లు చేసి నగదు చెల్లించాలని అడిగిన, తొందరపడి చెల్లించవద్దని బిట్రగుంట ఎస్ ఐ భోజ్యా నాయక్ సూచించారు.. కొందరు అక్రమార్కులు గతంలో ఫైనాన్స్ కంపెనీ లలో పనిచేసి, మానివేసి, ఫైనాన్స్ కంపెనీలకు చెందిన కస్టమర్ లిస్టులను దొంగిలించి ప్రజలకు వద్దకు వెళ్ళి ఫైనాన్స్ కంపెనీ నందు పాత బకాయిలు పెండింగ్ లో ఉన్నవి, నగదు చెల్లించండి అంటే గుడ్డిగా నమ్మి చెల్లించి మోసపోకండి, సంబంధిత ఫైనాన్స్ కార్యాలయానికి వెళ్లి కలెక్షన్ ఏజెంట్ నెంబర్ వారి పేరును సరిచూసుకొని వారు ఆ కంపెనీకి చెందిన వారా కాదా ప్రస్తుతం పనిచేస్తున్నాడా, కాదో తెలుసుకొని నగదు చెల్లించాలని తెలిపారు. ఇటువంటి తరహా మోసాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## పేద విద్యార్థినికి 10వేల రూపాయలు ఆర్థికసహాయం



**కావలిరూరల్, ఏప్రిల్18 ప్రభాతవార్త :** కావలి పట్టణానికి చెందిన పేద విద్యార్థిని సాయిప్రియకు కావలి పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త, రోహిణి ఆక్వానీడ్స్ అధినేత, సంయుక్త సేవాసంస్థ గౌరవ సభ్యులు వేలూరు జయచంద్రనాయుడు శుక్రవారం ఆయన కార్యాలయంలో 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా దాత వేలూరు జయచంద్రనాయుడు మాట్లాడారు. సాయిప్రియ చిన్నవయసులోనే తన తండ్రిని కోల్పోయిందని అప్పటినుండి తన తల్లి బట్టలు కుట్టి కుటుంబాన్ని పోషిస్తూ సాయిప్రియను ఎంసిఎ వరకు చదివించారని తెలియచేశారు. ప్రస్తుతం సాయిప్రియ తల్లి అనారోగ్యం కారణంగా మంచానికే పరిమితం కావడంతో కాలేజీలో కట్టాల్సిన ఫీజులు కట్టలేనికారణంగా ఒరిజినల్ సర్టిఫికెట్స్ అన్ని కాలేజీలో ఉన్నాయని తెలియచేశారు. సంయుక్తసేవాసంస్థకు సాయిప్రియ గురించి తెలియడంతో దాతల సహకారంతో సాయిప్రియకు అవసరమైన సర్టిఫికెట్స్ ఇప్పించేందుకు సంస్థ వ్యవస్థాపక అద్యక్షులు గంగపట్నం సురేంద్ర కృషి చేస్తున్నారని తెలియచేశారు. సాయిప్రియకు తనవంతుగా 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేయడం జరిగిందని తెలియచేశారు. ఈమె సర్టిఫికెట్స్ తెచ్చుకుని, మంచి ఉద్యోగం తెచ్చుకుని తన తల్లికి మంచి వైద్యం చేయించాలని కోరారు. సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాప అద్యక్షుడు సురేంద్ర సేవలను అభినందించారు. సాయిప్రియ మాట్లాడారు. తన సర్టిఫకెట్స్ తెచ్చుకోవడానికి ఆర్థిక సహాయం అందచేసిన వేలూరు జయచంద్రనాయుడుకి, తన గురించి దాతలకు తెలియచేసి తనకు సహాయం అందేలా చేస్తున్న సురేంద్రకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అద్యక్షులు గంగపట్నం సురేంద్ర పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ




**ఉదయగిరి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో శుక్రవారం సాయంత్రం భారీ ర్యాలీ చేపట్టారు. ఉదయగిరిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల దగ్గర నుంచి పంచాయతీ బస్టాండ్ వరకు నినాదాలు చేసుకుంటూ శాంతియుత ర్యాలీ చేపట్టారు. ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. భాగా ప్రాముర్యంలో ఉన్న హిందూ దేవాలయాలలో అన్యమతస్తులను కమిటీ సభ్యులుగా నియమిస్తారా అంటూ ప్రశ్నించారు. కేవలం సొంతంగా ఓట్లు అడిగి గెలవలేని బీజేపీ మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయంగా లాభం పొందుదామనే ఎత్తుగడ తప్పిస్తే మరేమీ లేదని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. దేశం ఆర్థికంగా సామాజికంగా ఎంతో వెనుకబడి పోతూ ఉంటే అవేమీ పట్టకుండా ఏవేవో చట్టాలు చేస్తూ ప్రజల్ని ఇబ్బంది పెడుతూ ఉండటం ప్రజాస్వామ్య బద్ధం కాదని అన్నారు. ఈ భారతదేశం లౌకిక రాజ్యమని అన్ని మతాల వారు అన్ని కులాల వారు కలిసి ఉండటం వల్లనే భారతదేశ గొప్పతనం ప్రపంచ దేశాల్లో విస్తరిస్తుందని ఈ విషయాన్ని పాలకులు మర్చిపోవటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. దేశ వ్యాప్తంగా ముస్లిం సమాజం నిరసన గళం విప్పుతోందని వారికి అండగా ప్రజా సంఘాలు ఉన్నాయని మేధావి వర్గం ఉందని అధైర్య పడకుండా పోరాటాన్ని ముందుకు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు స్థానిక నాయకులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు జాగ్రత్తలు వహించాలి



**వింజమూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు తగిన జాగ్రత్తలు వహించి ప్రమాదాలు నివారించుకోవాల్సిన అవసరం ఉందని అగ్ని మాపక కేంద్రాధికారి ఎం.చంద్రమౌళి తెలిపారు. అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా 5వ రోజు స్థానిక సుభాషిని ఫిల్లింగ్ స్టేషన్( పెట్రోల్ బంకు ) వద్ద అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయిల్ ప్రమాదాలు జరిగినట్లయితే ఏ విధంగా నియంత్రించుకోవాలో ప్రత్యక్షంగా డెమో ద్వారా తెలిపారు. అలాగే ఆయిల్ కు అగ్ని వచ్చే పదార్థాలు గాని వస్తువులు గాని దూరంగా ఉంచుకోవాలన్నారు. ప్రమాదం జరిగితే తగిన విధంగా నివారించుకోవాలన్నారు. ప్రధాన రహదారి యందు అగ్ని ప్రమాదాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లయితే బాగుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంకు సిబ్బంది అగ్నిమాపక కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వం కార్డులు పంపిణీ



**వింజమూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** వింజమూరు మండలం ఏ.కిస్తీపురం పంచాయతీలోని చింతలపాలెం గ్రామంలో 173-174 బూత్‌ల పరిధిఓలని చింతలపాలెం గ్రామంలో తెలుగు దేశం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం సభ్యత్వ కార్డుల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. కార్డు దారుడు ఏదైనా ప్రమాదంలో మరణించినట్లయితే రూ.5లక్షల తన కుటుంబానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. సాధారణ మరణానికి అయితే రూ.2లక్షలు కార్డు ద్వాఆర అందుతుందని తెలిపారు. అదేవిధంగా తెలుగు దేశం సభ్యత్వం అతనికి భరోసాను కల్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వింజమూరు పట్టణ అధ్యక్షులు కోదూరు నాగిరెడ్డి స్థానిక గ్రామ సీనియర్ నాయకులు చాట్ల కృష్ణారెడ్డి, లక్కు వెంకటేశ్వర్లురెడ్డి, కంచర్ల శ్రీనివాసులు, దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే



**జలదంకి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** జలదంకి మండలంలో క్రైస్తవ సోదరులు శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగ చర్చీలలో ప్రత్యేక ప్రార్దనలు జరిగాయి.ఏసుక్రీస్తు మానవాళికోసం చేసిన త్యాగాలను,ప్రభోదించిన శాంతి సందేశాలను ఫాస్టర్లు వివరించారు.శాంతియుత సమాజంకోసం సన్మార్గ జీవితాన్ని మానవజాతికి తెలియజేయడంకోసం తన రక్తాన్ని చిందించిన ప్రభువైన ఏసును ఆదర్శంగ తీసుకొని ప్రేమతో జీవించాలని పిలుపునిచ్చారు.స్థానిక తెలుగుబాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.క్రైస్తవ యువతి,యువకులు ఈప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొని ప్రత్యేక కీర్తనలు ఆలపించారు.అందరిని ఎంతగానో ఆకట్టుకున్న ఏసుక్రీస్తు గీతాలాపనలు విని అందరు తన్మయత్నంలో మునిగిపోయారు.మండలంలోని ప్రతి గ్రామంలో గుడ్ ఫ్రైడే వేడుకలు జరుపుకున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**వింజమూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** వింజమూరు పట్టణంలో టౌన్ వన్ ఫీడర్ కింద బంగ్లా సెంటర్ నుండి షఫీ హాస్పిటల్ వరకు శనివారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ ఎస్‌కే నాగూర్ వలి తెలిపారు. బైపాస్ రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా విద్యుత్ స్తంభాలు మార్పు నూతన లైన్ల లాగటం వలన విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని కావున వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## మళ్లీ విధుల్లో చేరిన ఎంఈవోగా రవికుమార్



**వలేటివారిపాలెం ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** వలేటివారిపాలెం మండల ఎంఈవో-1గా కె. రవి కుమార్ మరలా శుకృవారం విధుల్లో చేరారు.ఈయనను మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మినర సింహంతోపాటు పలువురు ఉపాధ్యాయ సంఘనేతలు స్వాగతించారు. కొండాపురం మండల ఎంఈవోగా పనిచేస్తున్న ఈయనను గత మూడేళ్ల కిందట వలేటివారిపాలెం ఎంఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. వివాదరహితంగా పనిచేస్తున్నప్పటికిని గత 20రోజుల కిందట ఈయనకు గల అదనపు బాధ్యతలను కావలి ఎంఈవో బండి గోవిందయ్యకు అప్పగించారు.మరలా తాజాగా ఆర్జేడీ సూచనలు మేరకు రవికుమార్‌కే అదనపు బాధ్యతలు అప్పగిస్తూ డీఈవో ఉత్తర్వులు విడుదల చేశారు.దీంతో ఆయన విధుల్లో చేరారు. నూతనగా బాధ్యతలు చేపట్టిన ఎంఈవోరవికుమార్‌ను ఎంఈవో -2 మల్లికార్జునరావు, ఉపాధ్యాయసంఘ నేతలు హనుమంతరావు,స్దానిక హెచ్‌ఎం కమలకుమార్ ,నలదలపూరు హెచ్‌ఎం మాధవరావు, ఎంఈవో కార్యాలయ సిబ్బంది శేఖర్, మాధవరావు తదితరులు పుష్పగుచ్ఛంతో స్వాగతించారు.

## ఉపాధిపనుల్లో అవకతవకలు గ్రామాలవారీ రికవరీ వివరాలు



**వలేటివారిపాలెం ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** వలేటివారిపాలెం మండలంలో 2023-24 ఏడాది జరిగిన ఉపాధిపథకం పనుల్లో రూ2లక్షల మేర అవకతవకలు జరిగినట్లు నిర్దారించారు.ఈ పథకం ద్వారా మండలంలోని 21 గ్రామపంచాయతీల్లో సుమారు రూ.12.8 కోట్లు వెచ్చించి 560పనులు నిర్వహిం చారు.చెరువులు కుంటలు పూడికతీత,పారమ్ పండ్‌లు ఏర్పాటు తదితర పనులును చేపట్టారు. ఈ పనుల నిర్వహణ తీరుతెన్నులపై క్షేత్రస్దాయిలో గ్రామపంచాయతీ వారీగా సోషల్ ఆడిట్ బృందం సభ్యులు మార్చి 21నుంచి 31వరకు పర్యటించింది.సేకరించిన వివరాలను గురువారం జరిగిన ప్రజావేదిక ద్వారా వెల్లడించా రు.అమ్మపాలెంలో రూ.32,601లు,అంకభూపాలపురం -13225,అయ్యవారిపల్లె-25103, బడేవారిపా లెం-రూ.976, చుండి-రూ.75732, కాకుటూరు- రూ.1350లు, కొండసముద్రం -రూ. 1000లు, కొండారెడ్డి పాలెం-రూ.500లు,నలదలపూరు-రూ.180లు, నేకునాంపురం -రూ.17914 లు, నూకవరం -రూ. 20363లు, పోకూరు-రూ.2100లు, పోలినేనిచెరువు-రూ.2500లు, పోలినేని పాలెం-రూ. 2032లు, శాఖవరం-రూ.5212లు,శామీరపాలెం-రూ.810లు, శింగమనేనిపల్లె-రూ.541లు ,వలేటి వారిపాలెం-రూ.1620 ఉప్పలపాడు-రూ.1290లు వెరసి రూ.2,05,049ల మేర సంబందిత సిబ్బంది నుంచి రికవరీ చేయాలని నిర్ణయించారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు



**కోవూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** కోవూరులోని శారాబిలాక్ మెమోరియల్ సెంటినరీ తెలుగు బాప్టిస్టు చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే ఆరాధనా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా సంఘ కాపరి రెవరెండ్ బి. రాజేష్ మాట్లాడుతూ ప్రభుతవైన ఏసు శిలువ పైన చివరిగా మాట్లాడిన ఏడు మాటలను సంఘస్తులకు వ్యాఖ్య బోధన చేశారు.సర్వమానవాళి పాప విమోచనకు పరిశుద్ధుడైన ఏసుప్రభువు ప్రజల కోసం రక్తాన్ని శిలువులో దారపోసి ప్రాణాలు విడిచిన రోజునే గుడ్‌ఫ్రైడే అంటారన్నారు. ఈ సందర్భంగా పలువురు గుడ్ ఫ్రైడేకు సంబంధించిన పలు విషయాలను విశదీకరించారు. ఈ కార్యక్రమంలో సంఘ చైర్మన్ , కార్యదర్శి, కోశాధికారి, స్టాండింగ్ కమిటీ సభ్యులు, సంఘస్తులు ఉన్నారు.

## శరవేగంగా వేగూరు కాలువ పనులు



**కోవూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** కోవూరు మండలం వేగూరు కాలువ ఆధునీకరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి ఆ ప్రాంతంలో ఉండి చేపడుతున్న పనులు నాణ్యతగా చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న రైతులందరూ కలిసి రాజగోపాల్‌రెడ్డిని కూడా ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



**కోవూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు సెంటర్, పోతిరెడ్డిపాలెం సెంటర్, బజార్ సెంటర్ తదితర ప్రాంతాల్లో గురువారం రాత్రి కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి .. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాహన తనిఖీల కార్యక్రమాన్ని క్షుణ్ణంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల్లో మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడపడం వలన అనేక ఇబ్బందులు తలెత్తే పరిస్థితి వస్తుందన్నారు. అదేవిధంగా వాహనాలు నడిపే సమయంలో రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ద్విచక్ర వాహనాలు నడిపేవారు, కార్లు నడిపేవారు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తెలిసి తెలియని వయస్సుల్లో ఉన్న తమ చిన్నారులకు వాహనాలు ఇవ్వడం వలన అవి అనేక ఇబ్బందులకు దారి తీస్తుందన్నారు. వారికి పూర్తిస్థాయిలో వయస్సు వచ్చిన తర్వాత మాత్రమే లైసెన్సుతో కలిగిన వాహనాలు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో ఏమైనా జరగరానిది జరిగితే బండికి సంబంధించిన తండ్రికి ఇబ్బందులు వచ్చే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా పలు వాహనాలు తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న మోటార్ సైకిళ్లను స్టేషన్‌కు తరలించారు.

## సెంట్రల్ బాప్టిస్టు చర్చిలో ఘనంగా వేడుకలు



**కోవూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** కోవూరులోని లక్ష్మీనగర్‌లో వెలసి ఉన్న పీవీఎం సెంట్రల్ బాప్టిస్టు చర్చిలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ రెవరెండ్ వీఆర్ దినకర్ గుడ్‌ఫ్రైడేకు సంబంధించిన పూర్తి వివరాలను సంఘస్తులకు తెలియజేశారు,సర్వమానవాళి పాప విమోచనకు పరిశుద్ధుడైన ఏసుప్రభువు ప్రజల కోసం రక్తాన్ని శిలువులో దారపోసి ప్రాణాలు విడిచిన రోజునే గుడ్‌ఫ్రైడే అంటారన్నారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి సంఘస్తులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## కావలి అభివృద్ధే నా ధ్యేయం : 39వ వార్డులో ఎమ్మెల్యే

**డాక్యుమెంట్ పోయినది**

పెందేల లక్ష్మి కాంతమ్మ భర్త సుబ్బారావు (లేట్) కావలి బిట్-2 (ఆముదాలదిన్నె పంచాయతీ) సర్వే నెం.1808, డాక్యుమెంట్ నెంబరు 1382/1992లో 1.00 ఎకరం పొలంకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ ఆముదాలదిన్నె నుండి కావలికి వస్తుండగా పోయినది ఎవరికైనా దొరికిన యెడల క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు.

పి.నారాయణరావు, సెల్: 7386753737

**కావలి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** కావలి అభివృద్ధే తన ధ్యేయమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం కావలి పట్టణంలోని 39వ వార్డులో ఇంటింటికి ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వార్డులో ప్రజలనుంచి అర్జీలను స్వీకరించారు. ఇంటింటికి వెళ్లి వార్డులోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అప్పటికప్పుడు తీర్చ గల సమస్యలను అక్కడికక్కడే పరిష్క రించారు. ప్రతి సమస్యకు త్వరితగ తిన పరిష్కారం చూపాలని అధికారు లనుఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లా డారు. సమస్య మీది, పరిష్కారం నా ది అనే నినాదంతో కావలి పట్టణంలో ప్రతివార్డులో పర్యటిస్తున్నానన్నారు. 39వ వార్డు ఎక్స్‌టెన్షన్ ఏరియాలో ఉందన్నారు. అనేక సమస్యలు పేరుకునిపోయి ఉన్నాయన్నారు. గత ప్రభుత్వ వైఫల్యం ఇక్కడ బాగా కొట్టొచినట్లు కనపడుతుందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో గత ప్రభుత్వ పాలకులు ఘోరంగా వైఫల్యం చెందారన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా విద్యుత్ సమస్యలు కనిపిస్తున్నాయన్నారు. రెండునెలల్లో లోఓల్టేజ్, ఇతర విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపిస్తానన్నారు. అవసరమైనచోట ట్రాన్స్‌ఫార్మర్లు, కొత్తలైన్లు వేసి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అస్తవ్యస్తమైన లేఅవుట్ల వల్ల డ్రైనేజి వ్యవస్థ దారుణంగా మారిందన్నారు. డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామన్నారు. ఈ ఏడాది చివరిలోపు 39వ వార్డులో సిమెంటురోడ్లు వేయించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వపాలకుల నిర్లక్ష్యా నికి చరమగీతం పాడుతామన్నారు. కావలిలో రామరాజ్యాన్ని నడిపిస్తామన్నారు. సామాన్య, పేదప్రజల జోలికివస్తే చూస్తూ ఊరుకునేదిలేదని హెచ్చరికలు చేశారు. కావలి మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్, తహశీల్దారు శ్రావణ్‌కుమార్, టిడిపి కావలి పట్టణ అద్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, రాష్ట్రకార్యదర్శి మాజీ ఎఎంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాద్యక్షుడు, ప్రముఖ న్యాయవాది పోట్లూరి శ్రీనివాసులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హౌసింగ్ అవినీతిపై గాంధేయవాద పోరాటం



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 18, ప్రభతవార్త :** పేదలందరికీ ఇల్లులో కేంద్ర ప్రభుత్వం నిధులు 2వేల కోట్లు అధికారులు దోచుకున్నారని గాంధేయవాద పోరాటంతో నెల్లూరు కలెక్టరేట్లోని మహాత్మా గాంధీ విగ్రహానికి బిజెపి నేత మిడతల రమేష్ వినతిపత్రం సమర్పించారు. కోట్లు దోచుకుంటే పదోన్నతులు లక్షల్లో దొరికితే సస్పెన్షన్లు మోడీ సర్కార్ కేంద్ర నిధులు లబ్ధిదారులకు అందించేందుకు అవినీతిపై పోరాటం ప్రారంభించామని రమేష్ తెలిపారు. పేదల ఇళ్లకు ఇసుక నుఉచితంగా ఇచ్చారు. గృహానికి రాష్ట్ర ప్రభుత్వ వాటాగా 15వేలు హౌసింగ్ కు నిధులు సమకూర్చింది. జేపీ వెంచర్స్ లబ్ధిదారులకు ఇసుక సరఫరా చేసినట్లుగా 1000 కోట్లు మైనింగ్ శాఖకు బదలాయించి ఆ నిధులను ఉన్నత స్థాయి అధికారులు దోచుకున్నారు. రాష్ట్ర వాటా ఇంటికి 15 వేలను డిపిఆర్ లోనే చూపించలేదు, 2022 సంవత్సరం ఏప్రిల్ 20 నుండి స్టీల్ రేట్లు భారీగా పతనమయ్యాయి. బహిరంగ మార్కెట్లో టన్ను 62 వేలు ఉండగా హౌసింగ్ అధికారులు టన్ను స్టీలు72,500కు కొనుగోలు చేశారు. రెండు నెలల్లో 50 వేల టన్నులు వివిధ జిల్లాలలోని గోడౌన్లకు యుద్ధ ప్రాతిపదికన స్టీల్ను తరలించారు. 1,90,000 టన్నులు స్టీల్ కొనుగోలులో మార్కెట్ ధర కంటే కనీసం రూ.5వేలు అదనపు రేటును లెక్కిస్తే 950 కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగింది. పూర్తయిన గృహాలకు ఇంటిపై రంగుల బార్డర్ వేసేందుకు ఇంటికి 1100 రూపాయలు చెల్లించారు. వాస్తవికతలలో 500 రూపాయలు మాత్రమే. పది లక్షల గృహాలకు 600 రూపాయలు మేర 60 కోట్ల రూపాయలు అధికారులు దోచుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1100 రూపాయలను ఎలివేషన్ పెయింట్‌కు 250 రూపాయలుగా నిర్ణయించింది. వర్లి ఆర్ట్‌ను ఆన్లైన్ నుండి తొలగించేశారు. 15 లక్షల కుటుంబాలకు లబ్ధిదారుల పేరుతో నేమ్ ప్లేట్లు ఒక్కో ప్లేట్ కు 110 రూపాయలు చెల్లించారు. వాస్తవానికి 65 రూపాయలు విలువ చేస్తుంది. కూటమి ప్రభుత్వం 110 రూపాయలను 97 రూపాయలకు తగ్గించింది. ఇందులో ఆరు కోట్ల రూపాయలు పక్కదారి పట్టాయి. కేంద్ర ప్రభుత్వ నిధులలో రాష్ట్రంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపే అధికారులు కనిపించడం లేదు. అవినీతిపై పోరాడేందుకు మరో గాంధీ రూపంలో ఒక్క అధికారి రావాల్సి ఉంది. కేంద్ర ఫలాలు లబ్ధిదారులు చేరేందుకు ఉద్యమాన్ని ప్రారంభించాలని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యాకసిరిఫణి రాజు, గిరిజన మోర్చా ప్రసాదు, సునీల్ రెడ్డి, రత్నం నాయుడు, గిరి కుమార్ గౌడ్, సుబ్బారావు, రాములు, సుజన, పద్మావతి, శిరీష, ఆదినారాయణ, సిరివెళ్ల చంద్ర, వెంకటేష్, సెట్టయ్య, వెంకట్రావు, నారాయణ యాదవ్, సుబ్బయ్య యాదవ్, టి శ్రీనివాసులు, ప్రభాకర్, రఘురామయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ కలనెరవేర్చిన గొప్ప యోధుడు మందకృష్ణ మాదిగ



**వింజమూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ 30 ఏళ్ల కలను నెరవేర్చిన గొప్ప యోధుడు మందకృష్ణ బాదిగని ఎంఎస్‌పీ జిల్లా అధ్య క్షులు పందిటి అంబేద్కర్ మాదిగ పేర్కొన్నా రు. శుక్రవారం వింజమూరు బంగ్లా సెంటర్లో ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం తో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల నేతలు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిధిగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధినేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పాటు అలుపెరగని పోరాటం చేసి నేడు ఎస్సీ వర్గీకరణ ఫలాలు మాదిగలకు సాధించి పెట్టిన గొప్ప పోరాట యోధుడని అలాంటి నాయుడికి పాలాభిషేకం చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన నాయకత్వంలో పని చేయడం చాలా గర్వంగా ఉందన్నారు. అదే విధంగా, ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ఎందరో అమరుల త్యాగ ఫలితంతో మందకృష్ణ మాదిగ ఎన్నో పోరాటాలు, నిర్బంధాలు ఎదుర్కొని జైలు జీవితం గడిపి నేడు ఎస్సీ వర్గీకరణ సాధించారని నేడు మాదిగలను ఈ దేశంలో ఉన్నత శిఖరాలకు చేర్చిన గొప్పనేత అని కొనియాడారు. అయితే ఎస్సీ వర్గీకరణ అమలులో ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చొరువ మరువలేనిదని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ మండల ఇన్‌ఛార్జి గోచిపాతల ఆనందరావు మాదిగ, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మంద సుజాత మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్లెల తిరుమలేష్ మాదిగ, టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగపట్ల వెంగయ్య, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు గంగపట్ల సురేష్ మాదిగ, గంగపట్టల నాగరాజు మాదిగ, పందిటి రాజేంద్ర మాదిగ, బి.లక్ష్మణ్ మాదిగ, చెంచల రాకేష్ మాదిగ, అంకి జేమ్స్, గంగపట్ల వెంగళరావు, గంగపట్ల శివ, మల్లెల రాజశేఖర్, గంటపట్ల పెంచల రావు, అంకి వెంకటేష్, అంకి శామ్యూల్, ఎం.వెంకటేష్, ఎ.సుబ్బారాయుడు, మల్లెల రాజా, గంటపట్ల వెంగళరావు, గంగపట్ల ప్రకాష్, జి.ప్రసన్న, ఎన్.మెగా బోస్, జి.లోకేష్, ఎ. లాజర్, జి.వెంగళరావు, బాల వెంగయ్య, ప్రవీణ్, కే.అంకయ్య, దస్తగిరి, సాద్రేక్, వెంగళ కృష్ణ, ఏ.చరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## గోనుపల్లిలో మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత



గోనుపల్లి (రాపూరు), ఏప్రిల్ 18, ప్రభాతవార్త మండలంలోని గోనుపల్లి గ్రామంలోని బిసి కాలనీలో శుక్రవారం మృతి చెందిన బత్తల పెంచలయ్యకుంటుంబానికి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ఈగా రాజా రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు.పెంచలయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న రాజా రెడ్డి మృతుని నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కర్మకాండల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు రూ.5వేల నగదు సాయం చేశారు. గ్రామంలో పేదలు మరణిస్తే వారి కర్మకాండలకు రాజా రెడ్డి తన సొంత నిధుల నుండి రూ.5వేల నగదు సాయం అందిస్తున్నారు. ఈయన వెంట మాజీ ఏయంసీ ఛైర్మన్ కండే రమణయ్య, వడ్లపల్లి సింహాద్రీ తదితరులున్నారు.

## ప్రసన్నను అభినందించిన నియోజకవర్గ మహిళా నేతలు



**కోవూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో నూత నంగా నియమించిన వైసీపీ కోవూరు నియోజకవర్గ మహిళా సమన్వయ కమిటీ సభ్యులు శుక్రవారం మాజీమంత్రి,వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డిని వారి నివాసంలో ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి ఏ విధంగా కృషి చే యాలో మహిళా కమిటీ సభ్యులకు పలు సూచనలు, సలహాలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావు, ఏపీఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్, వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు పూండ్ల అచ్యుత్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు కోడూరు వెంకటసుబ్బారెడ్డి, కలువ బాల శంకర్‌రెడ్డి, నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, షేక్ సాహుల్, అత్తిపల్లి అనూప్‌రెడ్డి, శివుని నరసింహులురెడ్డి, చిమటా శేషగిరి, తదితరులు ఉన్నారు.







## ప్రసన్నను అభినందించిన నేతలు



**కోవూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డిని రాష్ట్ర పార్టీ వైసీపీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యునిగా నియమించిన సందర్భాన్ని పురస్కరించుకుని వారి నివాసంలో కోవూరు మండలం వేగూరు గ్రామానికి చెందిన వైసీపీ యువనాయకులు ఎం. మోషే, ఆర్, చందు, ఎం. ఏడుకొండలు కలిసి పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల ఏకాంతసేవ



**మనుబోలు ఏఫ్రిల్ 18 ప్రభాతవార్త** మనుబోలు తూర్పు వీధిలో వెలసివున్న శ్రీ బ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో శ్రీకామాక్షిసమేత సంగమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రిఅంగరంగ వైభవంగా ఏకాంత సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. రంగురంగుల పూలతో మండపాన్ని అలంకరిం చి అనేక రకాల పండ్లుపలహారాలను నైవేద్యంగా సమర్పించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా ఆర్యవైశ్య సంఘం వారువ్య వహారించారు.స్వామివారినిదర్శించుకున్నారు.తీర్థప్రసాదాలు స్వీకరించారు.







## క్రీడలు శారీరక ధృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి : ఎమ్మెల్యే



**కావలి, ఏప్రిల్18 ప్రభాతవార్త** క్రీడలు శారీరక ధృఢత్వంతోపాటు, మానసిక ఉల్లా సానికి కలిగిస్తాయని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు.రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా కావలి పట్టణంలోని జవహర్‌భారతి కళాశాల ఇండోర్ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన షటిల్ టోర్నమెం ట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. క్రీడాకారుల ను ఉత్తేజపరిచేందుకు ఆయన షటిల్ ఆడి అందరిని ఆకర్షించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరికి వ్యాయామం ఎంతో అవసరమన్నారు. అందువల్ల క్రీడలవల్ల ఉల్లాసం కలుగుతుందన్నారు. పోటీలలో గెలిచినపుడు ఒదిగి ఉండాలన్నారు. ఓడినపుడు కృంగిపోకుండా తిరిగి విజయంకోసం ప్రయత్నిం చాలని క్రీడాకారులకు బోధించారు. ప్రతి ఒక్కరూ తమ ఒత్తిడిని తగ్గించుకోవడానికి కాసేపు ఆటలు ఆడాలని ఆయన తెలిపారు. చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా షటిల్ టోర్నమెంట్ ఏర్పాటుచేసిన నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇండోర్ స్టేడియంలోని విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి విగ్రహానికిపూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన గొప్ప తనాన్ని కొనియాడారు. టిడిపి లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, ఆలా శ్రీను, జనిగర్ల మనోహర్, పిడిలు ఆర్.మాల్యాద్రి, ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు.

## విపిఆర్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, ఏఫ్రిల్ 18, ప్రభాతవార్త** జిల్లా, రాష్ట్రమే కాకుండా దేశవ్యాప్తంగా వి పి ఆర్ అనే బ్రాండ్ నేమ్‌తో ఎన్నో సామాజిక ఆధ్యాత్మిక కార్యక్రమాలతో తమకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నెల్లూరు అభివృద్ధి ప్రదాత, సేవా తత్పరుడు, ప్రియతమ నేత నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం మెగా రక్తదాన శిబిరం జరుపుతున్నారు. నెల్లూరులోని కనుపర్తిపాడు సమీపంలో గల వి.ఎ.ఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమయ్యే రక్తదాన శిబిరంలో రెడ్ క్రాస్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, నారాయణ హాస్పిటల్స్, నోవా బ్లడ్ బ్యాంక్ వంటి సంస్థలు పాల్గొననున్నాయి. ఈ శిబిరంలో పాల్గొని రక్త దానం చేసేందుకు ఇప్పటికే యువత స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఈ మేరకు రక్తదాన శిబిరానికి అవసరమయ్యే అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే బెడ్లు ఏర్పాటు చేయగా ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నారు.

## వెంకన్నపాలెం సముద్ర తీరానికి చేరిన రాకెట్ ట్యాంకర్ శకలం



**తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు గూడూరు మండలం వెంకన్న పాలెం మత్స్యకార గ్రామం సముద్ర తీరం వెంబడికి రెండు రోజుల క్రితం రాకెట్టుకు జోడించే ఆ యిల్ ట్యాంకర్ సముద్ర తీరానికి కొట్టుకు రావ డం జరిగింది. ఇది గమనించిన మత్స్యకారులు జేసీబీ సహాయంతో బయటకు తీసుకువచ్చారు. ఇది సుమారు 550 గ్యాలన్ల ఇంధన ట్యాంకుగా భావిస్తున్నారు. ఇందులో డీజిల్ లేదా గ్యాసోలిన్ వంటి మండే ద్రవాలను నిల్వ చేసేందుకు ఉపయోగిస్తున్నట్లు సాంకేతికంగా తెలుస్తుంది. ఈ విషయమై వార్త సంచలనంగా మారి ఈ ట్యాకంర్‌ను చూసేందుకు అధిక సంఖ్యలో రావడం జరుగుతుంది. అసలు ఈ ట్యాంకర్ శకలం ఎక్కడిదో సముద్రంలో ఎప్పుడు పడిందో పూర్తి సమాచారం షార్ సెంటర్ సాంకేతిక నిపు ణుల ద్వారా వెల్లడి కావాల్సి ఉంది. శుక్రవారం విజిలెన్స్ విభాగం కూడా ఈ ట్యాంకర్‌ను పరిశీలించడం జరిగింది. ఈ విషయమై పోలీసు ఇతర విభాగాలు పూర్తి విశ్లేషణ చేయాల్సి న అవసరం ఎంతైనా ఉంది. ఇందులో ఏదైనా పేలుడు పదార్థాలు ఉన్నాయోమోనన్న భయ సందేహాలను స్థానిక మత్స్యకారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ వెంకటేశ్వర కాలేజి వద్ద తల్లిదండ్రులు, విద్యార్థుల ఆందోళన



**నెల్లూరు ఏఫ్రిల్ 18 ప్రభాతవార్త** కొడవలూరు మండలం వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజి వద్ద స్టూడెంట్స్ ,తల్లిదండ్రులు ఆందోళన నిర్వహించారు. హిరోయిన్ సమంతా కోసం పడి గాపులు కాస్తున్న స్టూడెంట్స్ ని, తల్లిదండ్రులను లోనికి రాని వ్వకుండా ఆపివేయడంతో తల్లిదండ్రుల కు, విద్యార్థులకు ఆగ్రహం కట్టలు తెంచుకుంది. మాకు ట్యాగ్స్ ఇచ్చారు. పాసులు ఇచ్చారు. మమ్మల్ని లోపలికి రానివ్వకుండా గేటు బయట ఉంచారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే మీడియా వారికి బౌన్సర్లకు మధ్య వాగ్వివాదం జరిగింది. పోలీసులు సైతం మీడియా వారిని పంపించి వేశారు. లోపలకు అనుమతించనందుకు మాకు ట్యాగులు, పాసులు ఇచ్చి మమ్మల్ని అవమానించారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.



## కొనసాగుతున్న ఆధార్ సేవలు



**కోవూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని పలు సచివాలయాల్లో శుక్రవారం సైతం గిరిజనులకు సంబంధించి ఆధార్ సేవలు కొనసాగాయి. ఇనమడుగు సచివాలయం -2లో, చెర్లోపాలెం, వేగూరు, లేగుంటపాడు, పడుగుపాడు గ్రామ సచివాలయాల్లో ఈ ఆధార్ సేవలు కొనసాగాయి. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు ఐటీడీఏస్ సహకారంతో ఈ ఆధార్ సేవలను కోవూరు



మండలంలో ఎంపిక చేసిన సచివాలయాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరిరెడ్డి తెలిపారు.

## ఇండో సోలార్, బీపీసీఎల్ భూముల సేకరణలో కరేడు రైతుల ఆందోళనను పరిగణలోకి తీసుకోవాలి

- పామూరు రోడ్డు సర్కిల్‌ను విశాలంగా నిర్మించాలి
- తక్షణమే కందుకూరును ప్రకాశం జిల్లాలో కలపాలి
- అభివృద్ధి మండలి కమిటీ చైర్మన్ దివి శివరాం



**కందుకూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి మండలి సమావేశం శుక్రవారం చైర్మన్ దివి శివరాం నివాసం నందు జరిగింది. ఈ సమావేశంలో కందుకూరు నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివి శివరాం మాట్లాడుతూ రామాయపట్నం పోర్టుకు అనుబంధంగా నెలకొల్పుతున్న ఇండో సోలార్ ప్రాజెక్టు బీపీసీఎల్ ప్రాజెక్టు భూముల సేకరణలో స్థానిక రైతుల ప్రజాభిప్రాయాన్ని సేకరించి వారి ఆందోళనను పరిగణలోకి తీసుకొని భూములు సేకరించాలని, భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారాన్ని ఒకే దఫాలో సకాలంలో చెల్లించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభమైన డంపింగ్ యార్డు విషయంలో గందరగోళ పరిస్థితులను సరిచేసి వెంటనే పామూరు రోడ్డు డంపింగ్ యార్డులో ఉన్న చెత్తను ప్రాసెసింగ్ చేయాలని మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా పామూరు రోడ్డులో సర్కిలను విశాలంగా నిర్మించి నలువైపులా ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేయాలని అక్కడ నెలకొన్న గందరగోళ పరిస్థితుల్లో ఉన్నతస్థాయి అధికారులు జోక్యం చేసుకుని పరిష్కరించాలని కోరారు. గర్భ కంద్రిక భూములను మూటేషన్ చేయకుండా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారించడం పట్ల తీవ్రంగా స్పందించి వెంటనే గర్భకంద్రిక భూముల రైతులకు న్యాయం చేయాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ కొనుగోలు ద్వారా భూములు పొందిన ఎస్సీ రైతులకు భూములపై ఉన్న నిషేధాన్ని తొలగించి తక్షణమే రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. రాళ్లపాడు ప్రాజెక్టు కింద ఉన్న సాగు, తాగునీరు సమస్యను వెంటనే పరిష్కరించి సంపూర్ణమైన సిబ్బందిని నియమించాలని ప్రాజెక్టు నిర్వాహణ కోసం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ ధరలను కూటమి ప్రభుత్వం జోక్యం చేసుకుని తగ్గించాలని అదేవిధంగా మున్సిపాలిటీ ప్రతి సంవత్సరం 15 శాతం ఇంటి పన్నును పెంచటాన్ని కూడా ఆక్షేపించారు. కందుకూరు తహాశీల్దార్ కార్యాలయంలో నిర్మిస్తున్న పెట్రోలన బంకు ను ఉపసంహారించుకోవాలని కోరారు. తక్షణమే కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపాలని కోరారు. ఈ సమావేశంలో కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి మండలి ఉపాధ్యక్షులు పాలేటి కోటేశ్వరరావు, అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, అభివీద్ధి మండలి సీనియర్ నాయకులు తోకల వెంకటేశ్వర్లు, చీతిరాల గోపాల్, పొడపాటి శ్రీనివాసరావు, రేణమాల అయ్యన్న, చింతరబోయిన నరేష్, చనమాల కోటేశ్వరరావు, కలవకూరి మణికుమార్, షేక్ ముజీబు, కే.నర్సింగరావు, ఎ.చంద్రశేఖర్, ఎస్.రాము తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే సందర్భంగా శిలువ మోసిన గునుకుల



**నెల్లూరు , ఏప్రిల్ 18 ప్రభాతవార్త** విద్య శుక్రవారం నగరంలోని స్థానిక కపాటి పాలెంలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జనసేనపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్థానిక చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. అనంతరం శిలువనుమెసారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతూ క్రైస్తవ సోదరులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో అందరూ భక్తి భావాలతో వారి హృదయాలు నిండాలని పుణ్యమూర్తులు సూచించిన జాలి,కృప, దయ,ప్రేమ ప్రతి మానవులు కలిగి ఉండాలన్న అన్ని మతాల సారాంశం తెలుసుకొని సత్ప్రవర్తన కలిగి ఉండాలని కోరారు.అలాగే తండా వాసుల కష్టాలను తెలుసుకుని అడవి తల్లికి ఇచ్చిన మాట ప్రకారం కొండ మిట్టల్లో రోడ్లు వేసి పలకరించేందుకు వెళ్ళిన తమ అధినేత పవన్ కళ్యాణ్ ఆడిన మాట తప్పరని, సంక్షేమమే ధ్యేయం గా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. క్రీస్తు సూక్తులని అందరం పాటించి కలిసి మెలసి జీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్రీస్తు ఆరాధకులు,క్రైస్తవ సోదరులతో పాటు జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,51వ డివిజన్ నాయకులు సనత్ కుమార్,గజరాజు శాంతికళ,మోనిష్, జనసేన నాయకులు నరహరి,హేమచంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర కాలేజీలో సందడి చేసిన సినీ నటి సమంత





**కొడవలూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** నార్త్ రాజుపాలెంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజీలో సాంస్కృతిక ఉత్సవం చైర్మన్ పి గుణశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రముఖ సినీ నటి సమంత కి కాలేజీ యాజమాన్యం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మంచి చదువులు చదివి తల్లిదండ్రులతో పాటు కాలేజీ కూడా మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం సమంతకు ఎస్ వి ఎస్ కాలేజీ యాజమాన్యం ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పి. శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వెలిపోడు ఎస్టీ కాలనీలో పర్యటించిన మాలేపాటి



**దగదర్తి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త** దగదర్తి మండలం వెలిపోడు గ్రామ ఎస్టీ కాలనీలో సాయంత్రం మాజీ ఇరిగేషన్ బోర్డు డైరక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడి ప్రజల సమస్య లను తెలుసుకున్నారు. ముఖ్యంగా అక్కడ కాలనీ వాసులకు అవసరమైన గృహ నిర్మాణానికిరేకులను, సిమెంటును అందించడం జరిగింది. వీరితో పాటు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జీ కంచర్ల కృష్ణ, పార్టీ నాయకులు బొట్లా మల్లిఖార్జున, మరికొంత మంది కార్యకర్తలు ఉన్నారు.

## ఆరోగ్య భారత్ కోసం అందరం కృషి చేయాలి

### పతంజలి యోగా సమితి రాష్ట్ర అధ్యక్షులు బాల సుబ్రమణ్యం



**బుచ్చిఏఫ్రిల్ 18 ప్రభాతవార్త** రాందేవ్‌బాబా, ఆచారి బాలకృష్ణల యొక్క లక్ష్యం ఆరోగ్యబారత్ చేయడం దానికి మనందరం కృషి చేయాలని పతంజలి యోగా సమితి రాష్ట్ర అధ్యక్షులు బాల సుబ్రమణ్యం సూచించారు.బుచ్చిరెడ్డిపాళెంలోని రాచూరు సోమయ్య కళ్యాణ మండపంలో అసిస్టెంట్ యోగా టీచర్స్ ట్రైనింగ్ కోర్స్ పూర్తి అయిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ఆరోగ్యానికి మించిన సంపద లేదని అన్నారు. నేడు ప్రపంచం మొత్తం ఓంకారంతో ప్రారంభం అవుతుందని చెప్పారు. అనేక ఆరోగ్య రుగ్మతలకు పరిష్కారం యోగా అని వివరించారు . యోగా శరణం గచ్ఛామి అని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. షుగర్ వ్యాధి గ్రస్తులకు పది రోజులలో వ్యాధి ని రివర్స్ చేస్తామన్నారు. పతంజలి యోగ సాధకులు నేడు ప్రపంచలంలో కోట్లమంది ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కుటుంబ సభ్యులందర్ని యోగా వైపు మార్చాలని ఆయన సూచించారు. అలాగే సత్సంగాలు ఏర్పాటు చేయాలని అన్నారు అనంతరం రేబాలకు చెందిన యోగా మాష్టర్ యర్రంరెడ్డి గోపాల్‌రెడ్డి మాట్లాడుతు రాందేవ్ బాబుని అరెస్టు చేసినప్పుడు మేమంతా కూడా నిరసన వ్యక్తం చేశామని ఆయన తెలిపారు. యోగా పట్ల రామ్‌దేవ్ బాబా చేస్తున్న కృషి అద్భుతమని అన్నారు.ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్కరు యోగా చేయాలని ఆయన సూచించారు. మరో రెండు రోజులలో షుగర్ వ్యాధి కి ప్రత్యేకంగా ఆసనాలు ఏలా వేయాలి అనే విషయం ప్రకటించ బోతున్నట్లు తెలిపారు. ఎక్కడ నయం కాని వ్యాధులకు యోగా ద్వారా పరిష్కారం అవుతున్నాయని చెప్పారు.అనంతరం రాష్ట్రీయ స్వయం సేవక్ ప్ర ముఖ్ బాలు సుబ్బారావు మాట్లాడుతు సప్తరుషులు యోగాని ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేశారనిఅన్నారు.నేడు ప్రపంచ వ్యాప్తంగా యోగాని అనుసరిస్తున్నారు. అనారోగ్యం వచ్చిన తరువాత యోగ చేయడం కన్నా ముందే యోగా చేయవచ్చు కదా అని ఆయనసూచించారు .చిన్నపిల్లలకు చిన్నతనం నుండే యోగా నేర్పిస్తే వారికి ఎంతో మంచి చేసిన వారమౌతామని అన్నారు. ఈకార్య క్రమంలో భాగంగా రాష్ట్రస్థాయిలో యోగాలో ప్రతిభ కన బర చినవారికి గురువులు బహుమతులు అందజేశారు.యోగా గురువులుగుబ్బాలక్ష్మీనారాయణ, డాక్టర్ రాజు, రాజేంద్రగూడూరు, కావలి, కోవూరు, బుచ్చి నుండి వచ్చిన యోగసాధకులు పాల్గొన్నారు.

